క్లుప్తంగా

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



మహదేవపూర్: ఫర్టిలైజర్ షాపుల్లో విత్తనాలు, పురుగుల మందులను ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి ప్రభవతి అన్నారు. మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపుల్లో వ్యవసాయ అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ.. రైతులకు తప్పనిసరిగా కొనుగోలు చేసిన రసీదు ఇవ్వాలన్నారు. స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్కులను పరిశీలించారు. ఏఈఓ దర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కమిటీల ఎన్నిక



కాటారం: మండలంలోని ఆదివారంపేటలో కాంగ్రెస్, పార్టీ అనుబంధ సంఘాల గ్రామ కమిటీలను మంగళవారం ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరీ తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సూరం మహేశ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా అందే శ్రీనివాస్, సంతోషం రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా గద్దె సమ్మిరెడ్డి, కోశాధికారిగా రమేష్‌ను ఎన్నుకున్నారు. అలాగే యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఐనుముల దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా శ్రావణ్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, శ్రీకాంత్, కార్యదర్శిగా బుర్రి నాగరాజు, సంయుక్త కార్యదర్శిగా రాజబాబు, మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షురాలిగా దానం భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షులుగా చిన్నమ్మ, సుమలత, ప్రధాన కార్యదర్శిగా సారమ్మ, కార్యదర్శిగాసుమలత, సంయుక్త కార్యదర్శిగా సరోజన, కోశాధికారిగా సత్తమ్మ, ఎన్నికయ్యారు. నూతన కమిటీలను కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చీర్ల తిరుమల డీసీసీ ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల రమేశ్, సర్పంచ్‌లు కోడి రవికుమార్, అంగజాల అశోక్, నాయకులు బుర్రి రాజేశ్, తిరుపతి, వెంకటమ్మ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలోని కార్ల్‌మార్క్స్‌కాలనీకి చెందిన సెంట్రింగ్ కార్మికుడు పల్లబోయిన రమేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచానికి పరితమయ్యాడు. దీంతో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ బాధితుడికి మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. మూడెళ్ల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై పక్షవాతం రావడంతో అప్పటి నుంచి మంచానికే పరిమితమై కుటుంబ పోషణ భారం కావడంతో రూ.5వేల నగదు, నిత్యావసర సరుకులు అందించినట్లు మారుతీ తెలిపారు. సభ్యులు పోషన్న, సాగర్, ప్రవీణ్, వెంకటప్రసాద్, ఉదయ్, నీరజ్, సంపత్ ఉన్నారు.

బియ్యం అందజేత



కాటారం: మండలంలోని శంకరాంపల్లికి చెందిన కోటపర్తి సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని సర్పంచ్ అంగజాల అశోక్ మంగళవారం పరామర్శించారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు రూ.3వేలు, 50 కిలోల బియ్యం అందజేసినట్లు సర్పంచ్ తెలిపారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రమేశ్, సీనియర్ నాయకులు మంత్రి విజయరాజు, ముక్కెర తిరుపతి, బోనగిరి శ్రీకాంత్, కోటపర్తి శ్రీను, కుదురత్, రమణారెడ్డి, మారుపాక శ్రీకాంత్ ఉన్నారు.

చిన్నారులకు చేయూత

ములుగు రూరల్: మండలంలోని ఇంచర్ల గ్రామానికి చెందిన శానవేని కర్ణాకర్, కవిత దంపతులు ఇటీవల మృతి చెందడంతో ఇద్దరు పిల్లలు నిరాశ్రయులయ్యారు. విషయం తెలుసుకున్న ములుగు, భూపాలపల్లి జిల్లా సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.2వేల నగదుతో పాటు 50 కేజీల బియ్యం అందించారు. చిన్నారులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

ఆర్థిక అక్షరాస్యతపై క్విజ్ పోటీలు

మొగుళ్లపల్లి: ఆర్‌బీఐ ఫైనాన్షియల్ లిటరసీ అవేర్నెస్ కార్యక్రమంను పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై మంగళవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ ప్రభాకర్, ఎస్‌బీఐ మేనేజర్ ధర్మరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ క్విజ్ పోటీలో మండలంలోని ఏడు పాఠశాలల నుంచి 14 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. ఇందులో ప్రథమ బహుమతి మొట్లపల్లి హైస్కూల్, ద్వితీయ బహుమతి కేజీబీవీ కోరికిశాల, తృతీయ బహుమతి మొగుళ్లపల్లి హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు గెలుపొందారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థి దశ నుంచే ఆర్థిక పరమైన అంశాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరం అన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎఫ్ఎల్ కౌన్సిలర్ బుర్ర సాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్ష్యరాస్యతపై అవగాహన

చిట్యాల: విద్యార్థులు ఆర్థిక అక్ష్యరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని యూనియన్ బ్యాంక్ మేనేజర్ కె.సురేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో ఆర్థిక అక్ష్యరాస్యత అనే అంశంపై మండల స్థాయి క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్యాంక్ మేనేజర్ సురేష్ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు ఆర్థిక పరమైన అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నైన్‌పాకకు చెందిన విద్యార్థులు అజయ్, భానుప్రసాద్ ద్వితీయ స్థానంలో చిట్యాలకు చెందిన విద్యార్థులు ఎస్ సంజయ్, కె.హాసిని, అలాగే తృతీయ స్థానంలో కేజీబీవీ విద్యార్థులు సిరివెన్నెల, కె.అంజన నిలిచారు. దీంతో విజేతలకు రూ.ఐదు వేల నగదు బహుమతితో పాటు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘుపతి, ఉపాధ్యాయులు నీలిమారెడ్డి, శ్రీధర్, రజిత, రామకృష్ణ, యోగానందచారి, క్రిష్ణ, సరస్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్హర్: మండలంలోని తాడిచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం ఆర్‌బీఐ ఆధ్వర్యంలో మండల స్థాయి క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలకు తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్ల, వల్లెకుంట, రుద్రారం జిల్లా పరిషత్ పాఠశాల, ఎడ్లపల్లి మోడల్ స్కూల్, మల్లారం కస్తూరిబా గాంధీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్విజ్ పోటీల్లో తాడిచర్ల హైస్కూల్‌కు చెందిన మీనం నవ్య, బండి అక్షితలు ప్రథమ స్థానం, ఎడ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు, యామని, శరణ్యలు ద్వితీయ స్థానంలో నిలువగా, రుద్రారం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన బన్ని టీమ్ తృతీయ స్థానంలో నిలిచింది. ప్రథమ బహుమతి, రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.4వేలు, తృతీయ బహుమతి, రూ.3వేల నగదు పురస్కారాలు, ప్రశంస పత్రాలను విజేతలకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు తాడిచర్ల బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైన నవ్య, అక్షితలను తాడిచర్ల హైస్కూల్ హెచ్‌ఎం కుమారస్వామి ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రుద్రారం హెచ్‌ఎం రఘు, బ్యాంక్ క్యాషియర్ సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

టేకుమట్ల: టేకుమట్లలో ఆర్థిక అక్షర్యాసత అనే అంశంపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో గర్మిళ్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతితో పాటు ఐదు వేల నగదును గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరయ్య, ఉపాధ్యాయులు అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు శంకరయ్య మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు పి.అరుణ్, వి.విష్ణులు క్విజ్ పోటీలలో పాల్గొని మండల స్థాయిలో మొదటి బహుమతితో పాటు ప్రశంస పత్రాలను అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాముత్తారం: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలతోపాటు, మోడల్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మొదటి, రెండవ, మూడవ బహుమతి నగదుతోపాటు పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సంతోష్, విద్యాశాఖ మండల నోడల్ ఆఫీసర్ అనిల్, రాజేష్, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆర్‌బీఐ ఆధ్వర్యంలో బ్యాంక్ అధికారులు మంగళవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి శంకరయ్య, ప్రధానోపాధాయులు సతీష్, అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చిట్యాల: ప్రశంస పత్రాలను అందజేస్తున్న బ్యాంక్ మేనేజర్ సురేష్, హెచ్‌ఎం



మహాముత్తారంలో..



మొగుళ్లపల్లి: మాట్లాడుతున్న ఎంఈఓ ప్రభాకర్



టేకుమట్ల: అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు



మల్హర్: ప్రసంశ పత్రాలను ఇస్తున్న శ్రీనివాస్



మహదేవపూర్‌లో..

సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ పంతకాని సమ్మయ్య

కాటారం: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ పంతకాని సమ్మయ్య సూచించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ శాఖలపై చర్చించారు. శాఖల పరంగా గ్రామాల్లో సమస్యలను గుర్తించి వెంటనే నివారణ దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పలువురు సభ్యులు కోరారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే నీరు కలుషితం కాకుండా లీకేజీలను సవరించాలని పేర్కొన్నారు. గతంలో కురిసిన వర్షాలకు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులు దెబ్బతినడంతో పాటు చెరువులకు గండ్లు పడ్డాయని వెంటనే మరమ్మతులు చేపట్టాలని సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఎంపీటీసీలు, సర్పంచ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో రైస్‌మిల్లర్లదే రాజ్యం

ఏటూరునాగారం: జిల్లాలోని రైతులు ఏ రకం వరిధాన్యం సాగు చేయాలన్నా రైస్‌మిల్లర్ల పర్మిషన్ తీసుకునే పరిస్థితి నెలకొందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇర్సవడ్ల వెంకన్న విమర్శించారు. మండల కేంద్రంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రైతులు ఏ రకం ధాన్యం సాగు చేయాలో ప్రభుత్వం చెప్పికపోయిన రైస్ మిల్లర్లు మాత్రం రైతులకు హుకూం జారీ చేస్తున్నారని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మిల్లర్లదే రాజ్యం నడుస్తుందని, జిల్లా, మండల అధికారులు సైతం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. 1318, 1271 రకం వరి నార్లు పోసుకున్నరని మిల్లర్లు తమకు ఇష్టం వచ్చినట్లు చెప్పి రైతులను ఆయోమయానికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. అధికారులు చొరవ తీసుకొని ఏ రకం వరిధాన్యం సాగు చేయాలో రైతులకు సూచించాలని కోరారు.

పంచాయతీ భవన నిర్మాణాలు చేపట్టాలి

మహాముత్తారం: గ్రామ పంచాయతీల భవన నిర్మాణాల పనులను వెంటనే ప్రారంభించాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు సర్పంచ్‌లను, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మండలంలోని కొర్లకుంట, వజినేపల్లి, పోలారం, మహబూబ్‌పల్లి, నిమ్మగూడెం, సింగంపల్లి, స్థంబంపల్లి(పీకే), సింగారం గ్రామ పంచాయతీలకు ఈజీఎస్ నిధుల ద్వారా గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని తెలిపారు. నిర్మాణాలు ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పీఆర్‌డీఈ శేషగిరిరావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

'ఉపాధి'ని సద్వినియోగం చేసుకోవాలి



మహిళలతో మాట్లాడుతున్న ఏపీఓ సునీత

పలిమెల: స్వశక్తి సంఘ మహిళలు ఉపాధిహామీ పనులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ సునీత అన్నారు. మండలంలోని పంకెన గ్రామంలో స్వశక్తి సంఘ మహిళలకు ఏపీఎఓ ఉపాధిహామీపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలు చేసిన పనికి 15 రోజుల లోపే డబ్బులు చెల్లిస్తుందని తెలిపారు. మీరు చేసుకునే పనులతో పాటు ఉపాధిహామీ పనులు చేసుకోవడం వల్ల అదనంగా సంపాదించుకోవచ్చన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ తప్పకుండా ఉపాధిహామీ పనులు వినియోగించుకోవాలని కోరారు.

వివరాల సేకరణ

గొత్తికోయలు జాబ్ కార్డులు కావాలని అడగగా మండలంలోని గొత్తికోయగూడెంలో మంగళవారం ఏపీఓ సునీత సిబ్బందితో కలిసి వారి వివరాలు సేకరించారు. అర్హులైన వారికి త్వరలో జాబ్ కార్డులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఏ ప్రశాంత్ పాల్గొన్నారు.

ఓసీపీలో మెగా ప్లాంటేషన్



మొక్కలు నాటుతున్న కార్మికులు

మల్హర్: మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తాడిచర్ల ఓపెన్ కాస్ట్‌లో మంగళవారం ఏఎమ్మార్ అధికారులు మొక్కలు నాటారు. తాడిచర్ల మానేరు సమీపంలోని ఓసీపీ ఆవరణలో వివిధ రకాలకు చెందిన 5000 మొక్కలను నాటినట్లు ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. పర్యావరణ పరిక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం ఓసీపీలో మొక్కలు నాటుతున్నట్లు వెల్లడించారు. మైన్ మేనేజర్ కేఎస్ఎన్ మూర్తి, ఏఎమ్మార్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలి

ములుగు రూరల్: ఐసీడీఎస్‌కు అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన జీపుజాత కార్యక్రమం మంగళవారం పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల నుంచి అంగన్‌వాడీ సమస్యలు తీర్చలేదన్నారు. గతంలో వంద శాతం ఉన్న బడ్జెట్‌ను 60శాతానికి తగ్గించి వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ ప్రకారం అంగన్‌వాడీలను స్కీం వర్కర్లుగా గుర్తించి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వెంకటలక్ష్మీ, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావూద్, సర్సింహాచారి, బోడ రమేష్, సరోజన, సమ్మక్క ఉన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం



ప్రచారం నిర్వహిస్తున్న కీర్తిరెడ్డి

టేకుమట్ల(రేగొండ): రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మహాజన సంపర్క్ అభియాన్, బీజేపీ ఇంటింటికీ కార్యక్రమం మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో, నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ప్రధాని మోదీ ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను తెలపడం కోసం బీజేపీ ఇంటింటి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా కేంద్రం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరకుండా రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశత్వంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత విద్య, వైద్యం, అలాగే ఒకే కుటుంబంలో భార్య భర్తలకు పెన్షన్ అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడునూతల నిశీధర్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోల్సాని తిరుపతి రావు, జిల్లా, మండల నాయకులు సరోత్తం రెడ్డి, లింగారెడ్డి, బుచ్చిరెడ్డి, రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్, రాజ్‌కుమార్, మల్లేష్, రాజయ్య, రాజు, రాకేష్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ ఫీజుల్లో రాయితీ కల్పించాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భూపాలపల్లి అర్బన్: జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకుంటున్న జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజు రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నాయకులు కలెక్టర్ భవేష్‌మిశ్రా, జిల్లా ఇన్‌చార్జ్ విద్యాశాఖ అధికారి రాంకుమార్‌లకు మంగళవారం వేర్వేరుగా వినతిపత్రాలను అందజేశారు. జిల్లాలోని 11 మండలాల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు 50శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని అన్నారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ, మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయకులు కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్, సమ్మయ్య, రమేష్, శ్రీనివాస్, రాజు, ప్రభాకర్, పూర్ణచందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బురదమయంగా రోడ్లు



బురదమయంగా ఉన్న రోడ్లు

పలిమెల: మండలంలోని పంకెన గ్రామ పంచాయతీలో పలు చోట్లు వర్షం పడితే రోడ్లు బురదమయంగా మారుతున్నాయి. వర్షాకాలం మొదలై పూర్తయ్యేంత వరకు ఇదే పరిస్థితి నెలకొంటోందని గ్రామస్తులు వాపోతున్నారు. పక్కన వేసిన సీసీ రోడ్డు ఈ రోడ్డు కంటే ఎత్తుగా వేయడంతో నీరు పోవడానికి దారిలేక నిత్యం నిల్వ ఉంటుంది. దీంతో గ్రామస్తులు వర్షాకాలం వచ్చిందంటే చాలు ఇబ్బందులు పడాల్సిందే. గతంలో ప్రభుత్వ పాఠశాల వెనకాల మోదేడు వెళ్లే రహదారిలో ఇలాగే ఉండగా రోడ్డుపై మళ్లీ సీసీ రోడ్డు వేయడంతో సమస్య పరిష్కారమైంది. అదే విధంగా ఈ ప్రదేశాల్లో కూడా రోడ్డుపై మళ్లీ సీసీ రోడ్డు వేసి బురద లేకుండా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



యువత క్రీడల్లో రాణించాలి



క్రీడాకారులకు టీషర్ట్స్‌ను అందిస్తున్న సర్పంచ్

శాయంపేట : యువత చదువుతోపాటు క్రీడాల్లో రాణించాలని సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. శాయంపేట గ్రామానికి చెందిన శాయంపేట ఈగల్స్ టీం వాలీబాల్ క్రీడాకారులకు మంగళవారం స్థానిక సర్పంచ్ రవి తన తండ్రి సమ్మయ్య జ్ఞాపకార్థం టీషర్ట్స్, క్రీడా పరికరాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సొసైటీ డైరెక్టర్ దిడ్డి ప్రభాకర్, నాయకులు వినుకొండ శంకరచారీ, చింతల వెంకట్రాం నర్సయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.